నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
27 డిసెంబర్
2024
పేజీలు 8

గుంటూరు పల్నాడు

### ఏ రైతును కదిలించినా

# కన్నీటి వరదే..!!



- కనిపించని నష్టంతో కుదేలవుతున్న రైతులు
- కర్షకులను కష్టాల్లో నెట్టిన వర్షాలు
- అన్నదాతపై వర్షం పంజా
- కల్లా లోనే. ధాన్యం
- జిల్లాలో వరి రైతుకు కోట్ల నష్టం
- బీమా పరిహారానికి చుట్టూ నిబంధనలు

**అరుగాలం**

**కష్టపడి రక్తాన్ని స్వేదంలో చిందించి పంటల పండించిన రైతులను నేడు కష్టాలు కన్నీళ్లు వెంటాడుతున్నాయి. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి చంటి పిల్లలా, కంటికి రెప్పలా కాపాడుకున్న వరి పంట నోటికి గుప్పెడు మెతుకులు అందించే తరుణంలో వర్షం వల్ల ఇబ్బంది ఏర్పడడంతో అన్నదాత కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నాదు చాలాచోట్ల ధాన్యం బస్తాలు, రాసులు కల్లాల్లోనే వాటిని కాపాడుకునేందుకు పట్టాలు కప్పుతున్నారు.ఈ దుస్థితి ఉమ్మడి గుంటూరు జిల్లాలో కనిపిస్తోంది. నీటి పాలు కావడంతో ధాన్యం రాశులు తడిసి కొందరు.. కోసిన వరి పనలు తడిసి మరికొందరు.. నేలకొరిగిన వరి చేలు చూసి కన్నీరు మున్నీరవుతున్న కర్షకులు ఎందరో... ..ఇప్పటికిప్పుడు ప్రభుత్వం ఆదుకునే పరిస్థితి లేదనే చెప్పాలి. ఏడాది ఎక్కువ మంది రైతులు యంత్రాలతో కోసి ధాన్యాన్ని నూర్పిడి చేసి కొంతమంది బస్తాల్లోనూ మరికొందరు కల్లాల్లో నిలువ చేసుకున్నారు. ఈ ధాన్యాన్ని బయటకు తేవడానికి పొలాల్లో బురద తేమ ఉండటంతో రైతులు చెదురు మదురుగా కురుస్తున్న వర్షాలకు పొలాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని కాపాడుకునే పనిలో నిమగ్నమయ్యారు....**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టాలు ఎక్కువమంది రైతులు ఇప్పటికే యంత్రాల ద్వారా వరి కోతలు కోశారు. యంత్రాలతో కోసిన ధాన్యాన్ని నూర్పిడి చేసి బయటకు వచ్చే మార్గం లేకపోవడంతో కల్లాల్లోనే కొంతమంది బస్తాలు, మరి కొంతమంది ధాన్యాన్ని గుట్టలుగా పోసి ఉంచారు జిల్లాలోని, తెనాలి, పొన్నూరు, మంగళగిరి, బాపట్ల జిల్లా వేమూరు, బాపట్ల, రేపల్లె నియోజకవర్గాల పరిధిలో కొంత వరి పంట కోసి ధాన్యాన్ని కాపాడుకునే పనిలో ముందుగా కోసిన రైతులు ధర తగ్గిన ప్రైవేటు వ్యాపారులకు విక్రయించుకున్నారు.

ఎక్కువ శాతం కోత కోసి ధాన్యం మొత్తం ఒకేసారి అమ్మకానికి రావడంతో చాలామంది రైతులు ధాన్యాన్ని పొలంలోనే ఉంచారు., ఈ ఈ ధాన్యం వర్షం, ఈదుర గాలుల వల్ల తమ శాతం పెరిగే పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. మరికొన్ని చోట్ల ఆలస్యంగా ఖరీఫ్ లో నాటిన వరి నేల వాలిన వరి వర్షపు నీరు చేరి పంట తడిసి ముద్దగా మారింది.ఇదిలా ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు కొన్ని సూచనలు చేస్తున్నారు.. తడిసిన పనలపై ఉప్పుద్రావణం చల్లాలని. సూచిస్తున్నారు ఇలా చేయడం వల్ల శ్రమ, అదనపు ఖర్చులు తప్ప.. ఏమేరకు ప్రయోజనం ఉంటుందని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**కోలుకోలేనంత కష్టం**

ఈ ఏడాది ధాన్యం రైతులకే కష్టం.. నష్టం వచ్చింది. ఖరీఫ్‌సాగు ఏమాత్రం కలిసి రాలేదు. తీవ్రంగా నష్టపోయారు. కౌలు రైతుల పరిస్థితి అసలు బాగోలేదు. కృష్ణా డెల్టా కింద , ఉమ్మడి గుంటూరు జిల్లాలో కలిపి దాదాపు 6 లక్షల ఎకరాలు సాగు చేశారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం సుమారు 4.25 లక్షలు అని చెబుతోంది. దాదాపు 9.50 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేశారు. వరి పంట బాగా పండినట్లు అధికారులు చెబుతున్నారు ఈ ఏడాది ఖరీఫ్‌లో మొదట వెదజల్లారు. ఆ తరువాత వాతావరణంలో మార్పులు వచ్చి అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు నెలకొనడంతో పంటను కాపాడుకోవడానికి నాన్న అవస్థలు పడ్డారు. వేద పద్ధతిలో విత్తనాలు చల్లినప్పుడు వర్షాలకు డ్రెయిన్లు పొంగి వరిపైరు ముంచెత్తి కుళ్లిపోయింది. రెండోసారి మళ్లీ వెద జల్లారు. కొంతమంది మూడో సారి నారు కొని నాట్లు వేశారు. ఇలా దాదాపు లక్ష ఎకరాలు పైగా రెండు మూడుసార్లు నాట్లు వేశారు. ఇందుకోసం వేలాది రూపాయలు ఖర్చు చేశారు . కౌలు ధరలు, పెట్టుబడులు, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిపోయి సేద్యం రైతుకు తలకు మించిన భారంలా పరిణమించింది ఏడాది చూడటానికి పైకి పంట బాగున్నా దిగుబడి సగానికి సగం తగ్గింది. ప్రస్తుతం కోతల సమయంలో గత నెల రోజుల నుంచి తరచూ వర్షాలు పడుతూ వాతావరణం లో మార్పులు రావటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వాతావరణంలో మార్పు వల్ల ధాన్యం లో నేమ్ము శాతం పెరుగుతోందని

మిగతా 3వ పేజీలో

## సీఎం సభా స్థలం పరిశీలన

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబుతో కలిసి గురువారం సీఎం పాల్గొనే స్థలాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు పరిశీలించారు. పల్నాడు జిల్లా నరసరావు పేట మండలం యలమంద గ్రామంలో సామాజిక ఫించన్ పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. యలమంద గ్రామంలో సభకు అనువైన స్థలం, హెలిపాడ్ పార్కింగ్ కు అనువైన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు , జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు , జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే గారితో పాటు నరసరావు ఆర్డిఓ పాల్గొన్నారు.



## జగన్ చేసిన తప్పు లే విద్యుత్ రంగం సంక్షోభం

- పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
- తప్పుల భారాన్ని కూటమి ప్రభుత్వంపై నేడుతున్న వైసిపి



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** జగన్ చేసిన తప్పిదాల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ జగన్ చేసిన తప్పుల భారన్నే నేటి కూటమీ ప్రభుత్వం మోస్తుందన్నారు. విటిపిఎస్, కృష్ణపట్నం ప్రాంతాల్లో ధర్మల్ ప్లాంట్ నిర్మాణంలో జాప్యం కారణంగా ఏకంగా 12,818 కోట్ల నష్టం వాటిల్లిందని ఎమ్మెల్యే అన్నారు. పోలవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జాప్యంతో 4377కోట్ల మేర నష్టం జరిగిందని గుర్తు చేశారు. సెకితో ఒప్పందం కారణంగా 385 కోట్లు కాగా వడ్డీల రూపంలోనే 10 వేల కోట్లకు పైగా చెల్లించాల్సి వస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే ఇంత చేసిన జగన్ పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలోకి రాగానే ప్రజలను మోసం చేసేందుకు ధర్నాల నాటకం ఆడుతున్నారని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మండిపడ్డారు. వినియోగదారులపై 32166 కోట్ల రూపాయల భారాన్ని మోపిన మాట వాస్తవం కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. జగన్ పాలనలో ఉన్నప్పుడు ఇబ్బడిముబ్బడిగా ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారన్నారు. వైసిపి పాలనలో చేసిన తప్పుల కారణంగానే ఈ రోజు అధిక మొత్తంలో విద్యుత్ ఛార్జీలు వసూలు చేయాల్సి వస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగన్ తీసుకున్న అనేక తప్పుడు నిర్ణయాల కారణంగా విద్యుత్ సంస్థలపై 49596 కోట్ల మేరకు అప్పులు భారం పెరిగిందన్నారు. సిఎం చంద్రబాబు ముందు చూపుతో ఆలోచించి విద్యుత్ రంగాన్ని గాడిలో పెడుతుంటే సహకరించాల్సిందిపోయి వైసీపీ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. జగన్ ఎన్ని జిమిక్కులు చేసినా ఏపి ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు.

## సంక్రాంతి సెలవులపై ఏపీ ప్రభుత్వం క్లారిటీ

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలలకు జనవరి 10నుంచి 19వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. 2024-25విద్యా క్యాలెండర్ ప్రకారమే సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. వర్షాల కారణంగా పలు జిల్లాల్లో స్కూళ్లకు స్థానికంగా సెలవులు ఇచ్చినందున ఈసారి 11-15 లేదా 12-16 తేదీల్లో సంక్రాంతి సెలవులు ఉంటాయని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. సోషల్మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.



## కోట్లాది మంది అభిమానం రంగాకే సొంతం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** వంగవీటి మోహనరంగా చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి అని.. కోట్లాది మంది ప్రజల అభిమానం ఆయనకే సొంతమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం శ్రీనివాసరావు పేటలోని అచ్చయ్య డాబా సెంటర్ లో వంగవీటి మోహన రంగా వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి కాపునేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మాట ఇస్తే ప్రాణం పోయే వరకు పొరాడే వ్యక్తి వంగవీటి మోహనరంగా అని,కులాలకు,మతాలకు రాజకీయాలకు అతీతంగా వంగవీటి రంగా ప్రజల గుండెల్లో నిలిచారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. పేదల పెన్నిధి అయిన రంగాను 36 ఏళ్లుగా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, ఆయన ఆశయాల కోసం మనం కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్రపాటి నాగేశ్వరరావు, ఆళ్ళ హరి,నాగూర్ వలి,నిమ్మల వెంకట రమణ,మేళం సైదయ్య,యాకోబు,మామిడి రామారావు,వెంకట సాయి,చాంద్,రవీంద్ర,నాజర్ వలి,మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి ఆశయాలను కొనసాగిద్దాం

**గుంటూరు తూర్పు ఎంఎల్ఏ నసీర్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** వంగవీటి మోహనరంగా ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం వంగవీటి వర్ధంతి సందర్భంగా ఆయన. రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం వంగవీటి మోహనరంగా పోరాటం చేశారని పూర్తి చేశారు. నెహ్రూ నగర్, ఐపీడీ కాలనీలో గుంటూరు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పలువురు జనసేన, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## 27న ఉండవల్లి శ్రీదేవి రాష్ట్ర పర్యటన

**తొలి సారి ఈ నెల 27 న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు పర్యటన - శివకోడులో సభ..**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీ ఎస్సీ మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి రాష్ట్ర పర్యటనలో భాగంగా తొలి సారి నెల 27 న శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు వస్తున్నారని ఎన్డీఏ నాయకులు శెట్టిం శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అల్ప సంఖ్యాక, బడుగు బలహీనవర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ఎస్సీ మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా మాజీ శాసన సభ్యులు డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ని నియమించారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో దళితుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. పార్టీ విధానాలు నచ్చక వైసీపీ నించి బయటకు వచ్చిన శ్రీదేవి తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలో చేరారని వెల్లడించారు. ఆ సమయంలో డాక్టర్ శ్రీదేవి ప్రదర్శించిన తెగువకు గుర్తింపుగా ఏపీ ఎస్సీ మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా నియమించి దళితుల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన ఆపేక్షను వ్యక్తం చేశారన్నారు. ఈ క్రమంలో ఈ నెల 27న శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు కు వస్తున్న డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి కి తెలుగుదేశం, జనసేన, ఎంఎస్పీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలుకుతున్నట్లు వివరించారు. రాజోలు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఉదయం 9 గంటలకు లక్కవరం, చింతలపల్లి మీదుగా శివకోడు వరకు ప్రదర్శన అనంతరం అదే గ్రామంలో శ్రీ మంగెన తెలగా కళ్యాణ మండపంలో జరిగే సభను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. సభను ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సూటికుర్తి సత్యనారాయణ పరిచయం చేస్తారని తెలిపారు.

# వంగవీటి రంగా విగ్రహానికి పాలాభిషేకం





**వినుకొండ మేనేజర్ న్యూస్ :** సందర్భంగా వినుకొండ పట్టణం ముళ్ళమూరు బస్టాండ్ నందు వంగవీటి మోహన్ రంగా గారి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి రంగా ని తలుచుకుంటూ ఘన నివాళులు అర్పించిన వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ మరియు 6 వార్డు కౌన్సిలర్ గంధం కోటేశ్వరరావు మరియు మాజీ కౌన్సిలర్ సింగంశెట్టి బాల గురవయ్య, కామిశెట్టి కిషోర్ మరియు కాపు పెద్దలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగ శ్రీను రాయల్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా ఒక ఎమ్మెల్యే గా ఉంటేనే ఎంతోమందికి ఎన్నో సేవలు చేశారు బడుగు బలహీన వర్గాలకే ఎంతో మందిని ఆదుకున్నారు ఆ వ్యక్తిని కోల్పోయాం అందుకు చాలా బాధగా ఉంది కానీ మనకు ఇప్పుడు కొత్త నాయకుడు జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల కోసం నిలబడ్డారు ఇలాంటి నాయకులు వెనకాల మనం నిలబడాలి బడుగు బలహీన వర్గాలకు అండగా నడవాలని సంభాషించారు. గంధం కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయిన తర్వాత సీనియర్ ఎన్టీఆర్ గారికి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి అకాల మరణం చెందిన తర్వాత ఎన్ని విగ్రహాలు ఉన్నాయో మూడు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న వంగవీటి మోహన రంగా కి కూడా అన్ని విగ్రహాలు ఉన్నాయి కొన్ని కొన్ని గ్రామాల్లో ప్రతి ఇంట్లో రంగా పటం ఉంది అంటేనే ఆయన బడుగు బలహీన వర్గాలకు ఎంత సహాయం చేశాడో మీరు అర్థం చేసుకోవచ్చు, బాల గురవయ్య మాట్లాడుతూ మనందరం పవన్ కళ్యాణ్ మన కోసం నిలబడ్డారు మనం కూడా పవన్ కళ్యాణ్ కోసం నిలబడాలి అని సంభాషించారు.

# వంగవీటి మోహన రంగా త్యాగాలు మరవం

**జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు మండల నేని చరణ్‌తేజ**



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట:కులం, మతం, రాజకీయాలకు అతీతంగా వంగవీటి మోహన రంగా ప్రజల గుండెల్లో నిలిచారని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు మండలనేని చరణ్‌తేజ అన్నారు. వంగవీటి మోహనరంగా 36 వర్ధంతి సందర్భంగా గురువారం చరణ్‌తేజ విశ్వనాథ్ సెంటర్లోని రంగా విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పెన్నిధి అయిన రంగా మనకు దూరమై దశాబ్దాలు గడుస్తున్నా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని తెలిపారు. వంగవీటి మోహనరంగా చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి అని.. కోట్ల మంది ప్రజల అభిమానం ఆయనకే సొంతమని పేర్కొన్నారు. మాట ఇస్తే ప్రాణం పోయే వరకు పొరాడే వ్యక్తి వంగవీటి మోహనరంగా అని వెల్లడించారు. ఆయన సిద్ధాంతాలను అనుసరించడమే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అని రంగా ఆశయాల సాధన కోసం కృషి చేద్దామని చరణ్‌తేజ పిలుపు నిచ్చారు. రంగా త్యాగాలు మరువమని%ో% ఆయన బాటను విడువమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ భాష మొత్తం శెట్టి ప్రసాదు తోట వెంకట సురేష్, మన్యంపులి మోహన్, ఎస్ ఆర్ శ్రీనివాసరావు, వెంకయ్య, గంట్యాడ బద్రి, అన్నపరెడ్డి నాగరాజు, మీసాల%అ% లక్ష్మీనారాయణ, రామిశెట్టి తేజ, జాగృతి స్వామి, అజీజ్ మరియు 25,26వ వార్డుల్లోని జనసైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వంగవీటి రంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యరపతినేని



**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలంలోని గంగవరం గ్రామంలో దివంగత నేత వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా గంగవరం గ్రామంలో వంగవీటి రంగా విగ్రహాన్ని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆవిష్కరించారు. గంగవరం కాపుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని, విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వంగవీటి రంగా సేవలు మరిచిపోలేనివని ఎమ్మెల్యే యరపతినేని కొనియాడారు.

# పల్లె పండుగలు కేటాయించిన పనులు పూర్తి చేయాలి




**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ మీటింగ్ హాలు లో పల్లె పండుగ కార్యక్రమంలో మంజూరు చేసిన పనులను 100% పూర్తి చేయాలని అద్యామ పిడి వి శంకర్ అన్నారు గుంటూరు జిల్లాలోని పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ అధికారులు ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి సిబ్బందితో పంచాయతీరాజ్ %d% రూరల్ డెవలప్మెంట్ జాయింట్ కమిషనర్ జే సునీత. తో కలిసి సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా సునీత క్యాటిల్ షేడ్స్ పనులు పురోగతిలో వెనకబడి ఉన్నాం అని తెలిపారు. అలసత్వం వీడి యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే సిసి రోడ్లు నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం తగ్గకుండా గడువు తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు పల్లె పండుగ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఈ పనులన్నిటిని సంక్రాంతి సందర్భంగా ప్రారంభించే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో జనవరి 10వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ఇప్పటివరకు చేస్తున్నటువంటి పనులకు పని పూర్తి అయినా పనులకు స్టేజీల వారీగా బిల్లులు చెల్లించాలని అన్నారు ఈ కార్యక్రమంలో డ్వామా పిడి వి .శంకర్ జి.బ్రహ్మయ్య పి ఆర్ అండ్ ఆర్ డి జాయింట్ కమిషనర్ జె. సునీత , పంచా యతీరాజ్ డిపార్ట్మెంట్ ఏఈలు, డీఈలు, అలాగే ఎన్ఆర్ఈ జీఎస్ క్షేత్రస్థాయి సిబ్బంది ఏపీడీ శివన్నారాయణ ఈ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా 36వ వర్ధంతి కార్యక్రమం



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణ శ్రీకృష్ణదేవరాయ కాపు సేవా సంఘం అధ్యర్యంలో పట్టణంలోని వంగవీటి మోహన్ రంగా కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా 500 మందికి పులిహోర పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేరుగాంచి, చివరి క్షణం వరకు పేదల ప్రక్షాళ నిలబడి తన ప్రాణాలు సైతం అర్పించిన గొప్ప వ్యక్తిని, కొనియాడారు. ఆయన చనిపోయి 35 సంవత్సరాలు అయినప్పటికీ ఆయన చేసిన ఎన్నో కార్యక్రమాలు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా బతికే ఉన్నారని తెలియజేశారు. ఆయన కేవలం కాపులకు మాత్రమే నాయకుడు కాదని, అన్ని వర్గాల ప్రజలను గుండెల్లో పెట్టుకొని వారి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి రంగా గారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు ఆకుల నాంచారయ్య, దేశినేని మోహనరావు, గోపిదేశి సాంబశివరావు, కోలా పుల్లయ్య, కామిశెట్టి అమరలింగేశ్వరరావు, కొమ్ము మహేష్, చిలుకూరు శ్రీను, కామిశెట్టి రమేష్, మునగా వెంకట్, అడపా వెంకట్, చింతా వెంకటశివరావు, యడ్లపల్లి సుబ్బయ్య, నెకరికంటి శివ, కామిశెట్టి చిన్న వెంకటేశ్వర్లు, కాకర్ల శ్రీను, గుర్రం కోటేశ్వరావు బ్రదర్, బేతంచర్ల ప్రసాద్, తిప్పన బోయిన సూరి, కొమిరిశెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు

# తెదేపా ప్రభుత్వంపెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లిశ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్**



నరసరావుపేట, మేజర్ న్యూస్ : స్థానిక గుంటూరు రోడ్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు శ్రీ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారికి ఎప్పుడు ఎన్నికల హామీలను నెరవేర్చే ఉద్దేశం ఉండదని,కేవలం ఎన్నికల హామీలు అంటే ఓట్లు వేయించుకోవడం వరకే పరిమితమని, ఆ తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించడం ఆయన నైజమని, అదేవిధంగా విద్యుత్ చార్జీలు పెంచనని, ఇంకా తగ్గిస్తానని కడప ,భీమవరం, పులివెందుల సభల్లో హామీ ఇచ్చారనీ, ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని పెట్టారనీ, కానీ ఆరు నెలలు గడవకుండానే విద్యుత్ చార్జీలు15, 485 కోట్ల మేర పెంచాలని క్యాబినెట్లో తీర్మానం చేయటం శోచనీయనీ,డిసెంబర్ నెలలో 6000 కోట్లు జనవరి నెలలో 9,485 కోట్లు మొత్తం 15,485 కోట్లు ప్రజల నెత్తిన విద్యుత్ భారాన్ని వేయటానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ, గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో హైదరాబాదులో బషీర్ బ్యాగ్ లో విద్యుత్ ఛార్జీలకు సంబంధించి జరిగిన కాల్పుల్లో నలుగురు అమాయకులు చనిపోయారని, గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ రైతులకు ఇస్తానంటే ,బట్టలు ఆరేసుకో వడానికా అని హేళన చేశారని, 15వేల కోట్ల రూపాయ లు సామాన్య ప్రజలపై విద్యుత్ చార్జీల పేరిట భారం మోపటం సామాన్యమైన విషయం కాదని, సుమారు ఒక 1- 9 2 పైసలు విద్యుత్ ఛార్జీలు ప్రతి యూనిట్కు పెరుగుతాయని 1000 రూపాయలు కట్టే వారికి 2000 కరెంట్ బిల్లు వచ్చే అవకాశం ఉందని ,ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల్లో ఒక్క పథకం అమలు చేయలేదని, ఎన్నికల హామీలు ఇచ్చిన ఒక్క సంక్షేమ పథకం అమలు చేయట్లేదని , పేద ప్రజలపై వడ్డన కార్యక్రమం మాత్రం భారీగా ఉందని, ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి నిప్పులో పడ్డట్టు అయిందని ప్రజలు తిట్టుకుంటున్నారని, అన్నదాత సుఖీభవ ఏమైందనీ, అమ్మ ఒడి పథకాలు ఏమైనాయని నిలదీశారు. అదేవిధంగా అకాల వర్షాలతో వరి ,మిర్చి ,కంది పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, ప్రస్తుతం పంటల బీమాను ఈ ప్రభుత్వం చేయలేదని ,ఇన్పుట్ సబ్సిడీ ఎప్పుడు వస్తుందో తెలియదని, అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని, ఇప్పటికే తక్కువ రేట్లతో ధాన్యం కొంటున్నారని, రొంపిచర్ల మండలం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చవ రవి, పొనుగోటి వెంకటరావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సుజాత పాల్, మాజీ ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వర్రావు, యన్నం రాధాకృష్ణారెడ్డి, గంటసపాటి గాబ్రియేల్, షేక్ కరీముల్లా, షేక్ ఖాదర్బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఏ రైతును కదిలించినా కన్నీటి వరదే..!!







(మొదటి పేజీ తరువాయి)

రైతులు చెబుతున్నారు. తడిసిన ధాన్యం తక్కువ ధరకే కొంటారు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోతే ధాన్యం కొనుగోలులో ప్రైవేటు వ్యాపారులు చెప్పిందే రేటుగా సాగుతోంది.

**నేలకొరిగిన పంటకు భీమా వస్తుందా?**

నేలకొరిగిన పంటకు బీమా పరిహారం వస్తుందో రాదో తెలియని పరిస్థితి. నెలకొంది. గ్రామం, మండలం యూనిట్గా వర్షపాతం లెక్కలోకి తీసుకోవాలి. నిలువున ఉన్న పంటనే పరిగణనలోకి తీసుకుంటారు. వరి కోసిన పనలకు బీమా వర్తించదు. సాగు చేసిన వారందరూ దాదాపు కౌలు రైతులే.. వీరికి పరిహారం కూడా అందించే అవకాశం లేదు. రూ.కోట్లలో నష్టాన్ని మూట కట్టుకున్నారు.

**ఈ నష్టం అదిగమించేది ఎలా.**

అయిదు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేశాను. వరి కోత. కోసి ధాన్యాన్ని పొలంలోనే ఉంచగా వర్షం వల్ల తడిచింది ఈ ధాన్యాన్ని అమ్ముదాం అన్న కొనేవారు తక్కువ రేటుకు అడుగుతున్నారని ఒక రైతు వాపోయారు. దీనికి తోడు ధాన్యం కొనుగోలు చేయటంలో కొనుగోలు కేంద్రాల్లో అక్కడక్కడ జాప్యం చేస్తున్నారు మిషన్ ద్వారా కోసి నూర్చిన ధాన్యంలో తేమ ఉందని సవాలక్ష నిబంధనలు పెడుతున్నారు ఎకరానికి. సుమారు 35 బస్తాల దిగుబడి వచ్చి ఉంటుంది. రూ.1.50 లక్షల నష్టం వచ్చింది. దీన్ని ఎలా పూడ్చుకోవాలి..? అంటూ చేబ్రోలు లోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నేల వాలిన వరిలో మొలకలు వచ్చే అవకాశం..!**

ఈ ఏడాది అధిక రేట్లు వెచ్చించి కౌలుకు తీసుకొని వరి సాగు చేశాం. సాగునీటి కోసం మోటార్లు పెట్టాం. ఆరుగాలం కష్టం తుపానులో కొట్టుకుపోయింది. మొత్తం తడిసి మొక్కలు వస్తున్నాయి. ఈ పంటను ఎలా కాపాడుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని వెల్లలూరు, మునిపల్లె గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీంతో రైతులు సందిగ్ధంలో పడ్డారుఈఏడాది 9 ఎకరాలు కౌలుకు తీసుకుని వరి వేశా. ఎకరానికి 14 బస్తాల ధాన్యం కౌలు చెల్లించాలి. రెండో పంటగా మినుము వేసే ఉద్దేశంతో వరి కోసే ముందు విత్తనాలు వేసాము. మరో నాలుగు రోజులకు వరి కోతకొద్దామని భావిస్తున్నాము ఈ తరుణంలో అకాలముగా వచ్చిన వర్షాలు వరి పంటను పూర్తిగా నేలవాల్చింది. అని మంచాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉండగా కుప్ప వేసే సమయంలో గత రెండు రోజుల క్రితం ఎడతెరిపి లేని వర్షపు జల్లులతో పనలు కొన్నిచోట్ల నీట మనిగాయి. ఎకరానికి రూ.25 వేల పెట్టుబడి... కౌలు బస్తాలు కలిపి మొత్తం రూ.35 వేల వరకు ఖర్చు అయింది. ఈ తడిసిన పనలు ఆరబెట్టి ఎప్పుడు నూర్పిడి చేయాలి.. తడిసిన ధాన్యం ఎవరు కొంటారు. అని కొందరు రైతులు వాపోతున్నారు.. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని తక్కువ రేటుకి విక్రయించుకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీరంగపురం గ్రామానికి చెందిన ఒక రైతు మాట్లాడుతూ తాను రెండున్నర ఎకరాల వరి పంట కోసి పనలపై ఉంది. నూర్పిడి చేసి ధాన్యాన్ని అమ్ముకోవాలంటే ఇబ్బంది పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం అమ్మాలంటే రంగు మారిందని, తేమ ఉందంటూ అనేక నిబంధనలు పెట్టి చాలా తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. బాగానే భూముల్లో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో. మొక్కజొన్న విత్తనాలు వేసుకోవాలన్న రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.

## అన్నదాన సత్రం పున:నిర్మాణానికి శంకుస్థాపన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు అమరావతి రోడ్డులోని అన్నదాన సత్రం పున:నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ – ధర్మాదాయ శాఖ రూ.1 కోటి రూపాయల నిధులతో 2 హాల్స్,11 రూముల నిర్మాణాలకు శంకుస్థాపన చేసామన్నారు. పూర్వం వివిధ ప్రాంతాల నుండి వచ్చే బాటసారులు వసతి, భోజన సౌకర్యాలకు తీవ్రంగా ఇబ్బంది పడేవారన్న విషయము గ్రహించిన పాటిబండ్ల రఘుపతినాయుడు అనే దాత అమరావతి రోడ్డులోని 1.57 ఎకరాల స్థలాన్ని కేటాయించి సత్రం ఏర్పాటు చేశారని ఇది ఆయనను చిరస్థాయిలో నిలిపిందన్నారు.ఈ నిర్మాణాలు పూర్తయితే వితంతువులకు వసతితో పాటు, దశ దిన కర్మల కార్యక్రమాలు చేసుకోవటానికి నామమాత్రపు అద్దె చెల్లిస్తే చాలు అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ శ్రీనివాసరావు, కన్నసాని బాజీ, యర్రాకుల శ్రీనివాసరావు,పవన్ వెంకి, గ్యాలెం హనుమంతరావు,విజయలక్ష్మి, సుఖవాసి శ్రీనివాసరావు,కన్నసాని రాజా, కొల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ వాడకంలో జాగ్రతలు వహించాలి

**ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజలందరూ వంట గ్యాం వాడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.గురువారం గుజ్జనగుండ్ల పల్లెలోని చర్చి వద్ద పుల్లె వెంకయ్య అనే వ్యక్తి నివాసంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు చెలరేగి, ఇల్లు పూర్తిగా దగ్ధమైనది. ఈ ఇంటిలో సుమారు 12 మంది నివసిస్తున్నారు.గ్యాస్ లీకయ్యి మంటలు చెలరేగటం గ్రహించిన కుటుంబ సభ్యులు అందరూ కట్టు బట్టలతో దూరంగా వెళ్ళిపోయి, ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వటంతో,ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి హుటాహుటిన అక్కడకు చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అధికారులతో మాట్లాడి బాధితులకు తక్షణమే పరిహారం అందే విధంగా చూడాలని ఆదేశించారు.

## యలమందలో పర్యటించనున్న ముఖ్యమంత్రి

**ఏర్పాట్లు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు**

**నరసరావు పేట, మేజర్ న్యూస్ :** నరసరావు పేట మండలం, యలమంద గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబులు పర్యవేక్షించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు హెలీ ప్యాడ్ కు అనువైన స్థలాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం గ్రామంలోని కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుతో కలిసి జిల్లా అధికారుల సమావేశం నిర్వహించారు. జిల్లా అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు గురజాల మండలంలోని పులిపాడు గ్రామం, రొంపిచర్ల మండలంలోని అన్నవరం గ్రామాలను పరిశీలించి అంతిమంగా నరసరావు పేట మండలానికి చెందిన యలమంద గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జనవరి నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు డిసెంబరు 31 న ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్నారు. నూతన సంవత్సరం నేపథ్యంలో జనవరి పింఛన్లను డిసెంబరు 31 నాడే పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడడమే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం

◆ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ ◆ పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల

**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

పీడిత,తాడిత ప్రజల కోసం,కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడటమే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని వెనిగండ్ల, నంబూరు, పెదకాకాని గ్రామాలలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి పాడిపండ్ల డేవిడ్ రాజు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో పాల్గొని . స్వాతంత్ర్యం సిద్ధించేంతవరకు పోరాటం కొనసాగించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కుతుందన్నారు. అంతేకాకుండా ఏఐటియుసి కార్మిక సంఘాన్ని స్థాపించి కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి స్వతంత్ర పోరాటంలో కార్మికులను మమేకం చేసి స్వాతంత్ర పోరాటం సిద్ధించేంతవరకు పోరాడి 44 కార్మిక చట్టాలను తెచ్చిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందన్నారు.ఆనాడు కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో జరిగే లోపాలను ఎత్తిచూపి రాజభరణాలు రద్దు, బ్యాంకులు జాతీకరణ చేపట్టే అంతవరకు పోరాటాలు కొనసాగించి భూసంస్కరణ చట్టాలు తేవాలని దున్నేవానిదే భూమి అంటూ రాష్ట్రవ్యాప్తంగా చంద్ర రాజేశ్వరరావు సారధ్యంలో భూ పోరాటాలు కొనసాగించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టి ఇళ్ల స్థలాలు పంచి పెట్టిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందన్నారు.ఈనాడు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడులుగా మార్చి సమ్మె చేసే హక్కును రద్దుచేసి వందమందికి తక్కువ ఉంటే సంఘాన్ని పెట్టుకునే హక్కు లేని విధమైన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం



తెచ్చిందన్నారు.పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంట పని దినాలను 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి రైల్వే, బిఎస్ఎన్ఎల్,విమాన యానం లతోపాటు 33 మంది యువజన విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న ఉక్కు పరిశ్రమల సైతం ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం చూడటం అత్యంత దుర్మార్గమన్నారు, గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ రైతులను దెబ్బ కొట్టే విధమైన రైతాంగ మూడు నల్ల చట్టాలను ప్రవేశపెట్టి అదాని, అంబానీలకు కట్టబెట్టేందుకు వీలైన నల్ల చట్టాలను తెచ్చి పెద్దపెద్ద గోదాములు నిర్మించుకొనుటకు ఆదాని సంస్థలకు అనుమతులు ఇచ్చి రైతు పండించే పంటలు సైతం అంటే పొలాలలో విత్తునాటాలంటే అంబానీ అనుమతులతో వారి కంపెనీ యాజమాన్యం చెప్పిన విత్తునే నాటాలని,ఏ పంట పండించాలన్న అదాని సంస్థల యాజమాన్యం వారిని అడిగి రైతు బిట్టు నాటవలసిన దుస్థితి వస్తుందన్నారు ఈ నల్ల చట్టాలను తిప్పికొట్టేందుకు ఢిల్లీ నడివీధులలో 545 రైతు సంఘాలు వంట వార్పు చేసుకుంటూ ఢిల్లీని అష్టదిగ్బంధనం చేస్తే ముక్కు నేల రాసిన మోడీ నేను చేసిన మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటున్నానని చెప్పి రద్దు చేయకుండా తాత్కాలికంగా ప్రక్కన పెట్టిన మహా గనుడన్నారు.రైతు పండించే పంటకు గిట్టుబాటు ధరను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గత నెల రోజులుగా ఢిల్లీలో పోరాటానికి బయలుదేరిన రైతులను కేంద్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతూ వేధిస్తూ ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అలవి గాని ఎన్నికల వాగ్దానాలు చేసి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు డిమాండ్లను కూడా తీర్చలేని పరిస్థితిలో పడిపోయిందన్నారు.

పట్టణాలలో రెండు సెంట్లు పల్లె గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్లస్థలాలు ఇస్తామని ప్రజలను నమ్మించి అధికార పీఠం ఎక్కిన తరువాత పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే ప్రకటనలు చేయకపోవడం అమానుసమన్నారు ప్రజలు ఇప్పటికైనా ఆలోచించి రానున్న రోజులలో బిజెపి ప్రభుత్వానికి ఇండియా కూటమి ప్రభుత్వాలకు ప్రజా పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెప్పి ఇంటికి సాగనంపవలసిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, వెనిగండ్ల గ్రామ సిపిఐ కార్యదర్శి బుల్లా బాబురావు, నంబూరు సిపిఐ కార్యదర్శి కూసం నాగిరెడ్డి, దర్శి లింగారావు,రామిశెట్టి శ్రీనివాసరావు, షేక్ భాషిద్, మోజెస్,బాబు గోపి, సుబ్బారావు,బొట్టు శ్రీనివాసరావు,కృష్ణ, సిహెచ్ విజయలక్ష్మి,గంగా తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేసిన భవనాలకు ఓసి ఇవ్వం

- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల పై నిర్మాణాలు చేయకుండా, డ్రైనేజి లైన్ ని మేజర్ డ్రైన్ లోకి కనెక్ట్ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేసిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసి) జారీ చేయబోమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ గోరంట్లలో ఆక్యుపెన్సి సర్టిఫికెట్‌కి దరఖాస్తు చేసుకున్నభవనాన్ని పరిశీలించి, సెట్ బ్యాక్, రోడ్ ల కొలతలు, ర్యాంప్ లు, డ్రైన్ల పై ఆక్రమణలను తనిఖీ చేసి, తదుపరి అనుమతులకు సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబందనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. భవనాలు నిర్మాణ దశలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబందనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. ప్రదానంగా సెట్ బ్యాక్ పోర్షన్ లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్ లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్ మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాల న్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్ ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. పర్యటనలో అసిస్టెంట్ సిటి ప్లానర్ మల్లికార్జున, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఏపీ రాజకీయాలలో స్వర్గీయ వంగవీటి మోహన రంగ మహోజ్వల శక్తి

- నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు

**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో స్వర్గీయ వంగవీటి మోహన రంగ మహోజ్వల శక్తి అని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. గురువారం వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతిని పురస్కరించుకొని పాత గుంటూరు లోని బాలాజీ నగర్, శ్రీనివాసరావు పేట లోని అచ్చయ్య ధాబా సెంటర్ లోని రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, వంగవీటి మోహన రంగా ఎంతో కాలం రాజకీయా లలో లేరని, చాల తక్కువ వ్యవధిలోనే ఆయన ఒక ప్రజా నాయకునిగా ఎదిగారన్నారు. ఆయన నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజల మనిషిగా ఎదిగారని తెలియచేశారు. రంగా ఒక కులానికో లేక ఒక వర్గానికో చెందిన వ్యక్తి కాదని, అణగారిని వర్గాల ఆశాజ్యోతి మాత్రమె కాక బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అన్నారు. వంగవీటి రంగా పేద ప్రజల హక్కులకై ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గూండాలు ఆయనను అత్యంత పాశవికంగా హత్య చేయించిందని, దానిని రాష్ట్ర ప్రజలు ఎన్నటికి మర్చిపోలేరన్నారు. ఇప్పటికి విజయవాడ సిటీలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా ఆయన



అంటే అభిమానించే వారు ఎంతో మంది ఉన్నారని, నేడు ఆయన వర్ధంతి సదర్భంగా గుంటూరు నగరం లోని అనేక డివిజన్లలో ఆయన విగ్రహాలకు పూల మాలలు వేసి నివాలులర్పించుట జరిగిందని తెలియ చేశారు. రంగా కాపుల అభివృద్ధికి, ఐక్యతకు ఎంత గానో కృషి చేశారని, ఆయన కాపు నాయకునిగా ఎదుగుట చూడలేని కొందరు ఆయనను విజయవాడలో పట్టపగలు హత్య చేయించుట ఎంతో బాధాకరమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోలవరపు జ్యోతి వెంకటేశ్వర రావు, గేదెల నాగ రంగమణి రమేష్, వై.యస్.ఆర్.సి.పి నాయకులు తోట ఆంజనేయులు, అల్లం అంకమ్మరావు,సాధం కోటేశ్వర రావు, తిరుమలశెట్టి మోహన్ రావు,అల్లం గోపి,తుమ్మల రవి, మస్తాన్, శివయ్య, చిన్న, జస్వంత్, రమణ, రామకృష్ణ, దళవాయి పుష్ప, కాపు నాయకులు, రంగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ వంగవీటి రంగ వర్ధంతి వేడుకలు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :-** మండల కేంద్రమైన పెదకాకానిలో స్వర్గీయ వంగవీటి రంగా 36వ, వర్ధంతిని పురస్కరించుకొని జనసేన పార్టీ యువజన నాయకుడు తిరుమల శెట్టి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేదవారికి దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో జనసేన పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, హరి ప్రసాద్, తిరుమల రావు, శ్రీనివాస రావు( బుజ్జి), తదితర పార్టీ నాయకుడు పాల్గొన్నారు.

# భారతదేశం గర్వించదగ్గ మహానటి సావిత్రి

## - గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

తన అసమాన్యమైన నటనతో మహానటి సావిత్రి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. సావిత్రి వర్ధంతి సందర్భంగా గురువారం నాజ్ సెంటర్ కూడలిలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి అయన ఘన నివాళులర్పించ్చారు. ఆమె సహజ నటనకు, ప్రత్యేకించి తన కళ్ళతో చేసే వ్యక్తీకరణకు మంత్ర ముగ్దులు కానీ వారుండరని పేర్కొన్నారు. నటనలోనూ, దాతృత్వం లోనూ ఆమెకెవరూ సాటిరారన్నారు. దేశ కోసం నిలువుదోపిడీ ఇచ్చిన గొప్ప దేశభక్తురాలు సావిత్రి అని కొనియాడారు. కొత్తగా సినీ పరిశ్రమలోకి రావాలనుకున్నవారికి సావిత్రి జీవితం ఒక మహా నటనా గ్రంధాలయమన్నారు. సావిత్రిలాంటి నటనా విధుషీమణులు అరుదుగా ఉంటారని ఆళ్ళ హరి అన్నారు కార్యక్రమంలో వీర మహిళ రామిశెట్టి ధరణి , కటకంశెట్టి విజయలక్ష్మి, కోలా అంజి, వడ్డె సుబ్బారావు , నందూరి స్వామి , స్టూడియో బాలకృష్ణ, హఫీజ్, సాయి, సోమి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవ చేసిన వ్యక్తి స్వర్గీయ వంగవీటి



**పెదకాకాని, మేజర్ న్యూస్ :**

బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని సేవ చేసిన వ్యక్తి స్వర్గీయ వంగవీటి మోహనరంగా అని మండల కాపు నాయకులు కొనియాడారు.గురువారం పెదకాకాని సెంటర్లో ఉన్న స్వర్గీయ వంగవీటి మోహనరంగా 36వ,వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించే విషయంలో ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు.ఆయన ఎదుగుదలను ఓరలేని కొంతమంది రాజకీయ నాయకులు హత్య చేశారన్నారన్నారు. రంగా విగ్రహానికి పూలమాలు చేసి ఘన నివాళులర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాపు నాయకులు బందెల ఉదయ శంకర్, శివన్నారాయణ,శ్రీనివాసరావు, మైలా బుజ్జి,అశోక్, సత్యనారాయణ, గోపీచంద్, గోపి,పోతురాజు,మధు, ప్రసాద తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఓబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా గంజర్ల ఆదిలక్ష్మి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:**

ఓబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా పట్టణానికి చెందిన గంజర్ల ఆదిలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక ఓబీసీ కార్యాలయంలో గురువారం సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంగిరేకుల వరప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ పాలకులెందరు మారినా ఓబీసీల స్థితిగతులు మారటం లేదన్నారు. జనాభా ప్రాతిపదికన చట్టసభలో ఓబీసీలకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల్లో చైతన్యం పెరగాలని, అప్పుడే అన్ని రంగాల్లో రాణించేందుకు అవకాశాలుంటా యన్నారు. తనపై నమ్మకంతో తన పదవికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంజమ్మ, వెంకట్రావ మ్మ, భాగ్యలక్ష్మి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ఇండియాలోనే కాదు ఇంటర్నేషనల్ వైడ్ మంగళగిరి రోటరీకి చాలా గుర్తింపు వుందని హ్యారీ రగుల్స్-మెంబర్‌షిప్ అట్రాక్షన్ జోనల్ చైర్ ఏజడ్-1 కందిమళ్ల స్వప్న పేర్కొన్నారు. గురువారం మంగళగిరిలోని ఎంఎంకే స్టేడియం ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, బీజీఆర్ మైనింగ్ అండ్ ఇన్ఫ్రా లిమిటెడ్ సంయుక్తంగా పది మంది మహిళాలబ్ధిదారులకు కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందిమళ్ల స్వప్న హాజరుకాగా, మంగళగిరి రోటరీక్లబ్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శి అందె మురళీమోహనరావు, చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి ఇసునూరు, కోశాధికారి వడ్లమూడి శ్రీనివాసరావు, సర్వీసు ప్రాజెక్టు చైర్మన్ కాపరౌతు సుందరయ్య, రొటేరియన్లు నూతలపాటి వెంకటేశ్వరరావు, పారేపల్లి నిరంజన్ గుప్తా, రావెల శ్రీనివాసరావు, జొన్నాదుల బిక్షారావు, చనుమోలు గోపాలరావు, ఉడతా శ్రీనివాసరావు, అందె రేవంత్ కుమార్, కేలావతు సైదానాయక్, గోలి శ్రీకాంత్, నేరెళ్ల బాలాజీ, కొటికలపూడి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు. కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారుల తమ జీవనోపాధికి తోడ్పాటు అందించిన మంగళగిరి రోటరీ క్లబ్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి

## రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాధా కృష్ణ

## రంగశెట్టి నరేంద్ర (బాబి) ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం మంగళగిరిలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట మాజీ కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రంగిశెట్టి నరేంద్ర (బాబి) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వేడుకలా నిర్వహించారు. గురువారం సాయంత్రం వంగవీటి రాధా ముఖ్యఅతిథిగా హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగాకు మంగళగిరితో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.

రంగా వర్ధంతి సందర్భంగా రంగిశెట్టి బాబి ఆధ్వర్యంలో సుమారు రెండువేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన రంగా అభిమానులు రంగిశెట్టి శ్రావణ్, గోవాడ దుర్గారావు, మలబంటి నాని, బసవ సదా,చిట్టెం అవినాష్,బత్తుల గణపతి, రంగిశెట్టి పెద్దబ్బాయి, సతీష్, ఇండ్ల సత్యం తెలగనేని విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ

# వంగవీటి మోహనరంగా వర్ధంతి వేడుకలు..



**పిడుగురాళ్ల మాజర్ న్యూస్ :**

పల్నాడు హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ కీళ్ల మార్పిడి వైద్యులు, వైసిపి గురజాల నియోజకవర్గ నాయకులు డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పిడుగురాళ్ల మండలంలోని జానపాడు గ్రామంలో గురువారం వంగవీటి మోహన రంగా విగ్రహానికి డాక్టర్ అశోక్ కుమార్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పోరాట యోధుడ, బెజవాడ బొబ్బిలి వంగవీటి మోహనరంగా అని కొనియాడారు. ప్రజా సమస్యల పోరాటానికై ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు వంగవీటి మోహన రంగా అని పేర్కొన్నారు. ఆయన భౌతికంగా మరణించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో ఏళ్ళు గడిచినా ప్రజల గుండెల్లో నేటికీ జీవిస్తున్న మహోన్నత వ్యక్తి వంగవీటి రంగా అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ అశోక్ కుమార్ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ముంచాలపాటి లక్ష్మయ్య, మోటు కోటేశ్వరరావు, మన్నెం శ్రీను, దమ్మ హనుమయ్య, సిగా చిన్నోడు, చింతల వెంకటే శ్వర్లు, కనపర్తి బుల్లోడు, సూరభక్తుల మణి, లొట్టపల్లి ఆంజనే యులు, సాంబశివరావు, మక్కెన గురవయ్య, మక్కెన సాంబయ్య, ఏలూరి గణేష్, షేక్ సైదా, షేక్ ఆదాం, పలు కాపు నాయకులు, వంగవీటి మోహన రంగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# జగన్ ఛార్జీల నాటకాలు ఆడుతున్నది లంచాల కేసు దృష్టి మళ్లించడానికి : చీఫ్ విప్ జీవీ

**వినుకొండ, మేజర్ న్యూస్**

సౌర విద్యుత్ ఒప్పందాల లంచాల కేసులో అమెరికాలో అడ్డంగా ఇరుక్కున్నది కాక వైకాపా అధ్యక్షుడు జగన్ పోరుబాట పేరిట దృష్టి మళ్లించేందుకు తిప్పలు పడుతున్నారని మండిపడ్డారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, దిగిపోతూ కూడా భారం వేసి, ఆ భారంపై ఇప్పుడు దొంగ దీక్షలకు దిగడమే అందుకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. క్విడ్ ప్రో కోను విద్యుత్ రంగానికి కూడా విస్తరించి అడ్డగోలుగా దోచుకున్న జగన్ రాష్ట్రానికే తీరని అన్యాయం చేశారని వాపోయారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఛార్జీలపై పోరుబాట అన్న వైకాపా నిర్ణయంపై గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జగన్ తీరును తూర్పార బట్టారు జీవీ. ఒక్కసారి అధికారం ఇచ్చిన పాపానికి ఒక్కొక్క కుటుంబంపై సగటున రూ. 4వేల కోట్లు భారం వేసింది, అయిదేళ్లలో మొత్తం రూ.20వేల కోట్లు భారం వేసింది మరిచిపోయారా అని నిలదీశారు.ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్‌కు మంగళం పాడింది, విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాల్ని 1.14 లక్షల కోట్లకు చేర్చి అప్పుల్లో ముంచి దివాళ తీయించింది... ఎవరని సూటిగా ప్రశ్నించారు. పరిశ్రమలకు పవర్ హాలిడేలు, రైతులకు వద్దన్నా మీటర్లు పెట్టి విద్యుత్ రంగాన్ని చిమ్మచీకట్లలోకి నెట్టిన వ్యక్తి మళ్లీ అదే ముసుగులో ఆందోళనలకు పిలుపునివ్వడాన్ని ఏమనాలో కూడా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు జీవీ.




సరిగ్గా దిగిపోవడానికి రెండు నెలల ముందు కూడా పన్నెండున్నర వేల కోట్ల రూపాయల భారానికి సంబంధి ంచి నిర్ణయం తీసుకుని, ఆ నెపం కొత్తగా ఏర్పడే ప్రభుత్వంపైకి నెట్టేసిన చావు తెలివితేటలు అందరూ గమనిస్తున్నారని అన్నారు. ఇదే విద్యుత్ రంగంలో అయినవారికి దోచిపెట్టడంలో, ఆ దోపిడీలో లంచాల పేరిట అవినీతిచేసి అంతర్జాతీయస్థాయిలో పరువు తీసిన వ్యక్తి జగన్, అలాంటి వ్యక్తిని ప్రజలు ఇంకా నమ్ముతారని అనుకుంటున్నారని చురకలు వేశారు. జగన్ తీరు చూస్తుంటే ప్రజలపై ప్రేమ, విద్యుత్ ఛార్జీల విషయంలో బాధ కంటే ఈ పేరిట పార్టీలో మిగిలింది ఎవరో, మిగిలినవారిలోనూ తన మాట వినేది ఎవరో తెలుసుకోవాలన్న ఆత్రుతే కనిపిస్తోందన్నారు. మొన్నటికి మొన్న రైతు సమస్యల పేరిట పోరుబాట ఇలానే అట్టర్ ఫ్లాప్ అయిందని, అయినా ఇంకా దింపుడు కళ్లెం ఆశలతో విద్యుత్ పేరిట దీక్షలని సొంత పార్టీనేతలకే జగన్ పరీక్ష పెడుతున్నారన్నారు. రాయలసీమలో, సొంత జిల్లా కడపలో పట్టుమని పదిమందిని ఆందోళనలకు పోగు చేయలేని వ్యక్తి ఇంకా వైకాపా పార్టీని నడపడం, కాపాడుకోవడం కూడా అనుమానంగానే కనిపిస్తోందన్నారు ప్రభుత్వచీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.

# ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :**

నాడు బ్రిటిష్ పాలకులపై ఎదురోడి స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించిన ఘనత కమ్యూనిస్టులదే నని సిపిఐ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి అన్నారు. సిపిఐ ఆవిర్భవించి 99 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక కొమెర వీరాస్వామి భవన్ లో గురువారం జరిగిన స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కమ్యూనిస్టుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది పేద మధ్యతరగతి కుటుంబాలు, కార్మికులు, కర్షకులకు బాసటగా నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. మతతత్వ పార్టీగా పేరొంది కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారిన బిజెపి దేశభక్తి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఎంతో మంది ఉద్యమ స్ఫూర్తి, ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించు కున్న కార్మిక చట్టాలను బిజెపి కాలరాసిందన్నారు. అప్పటి నిజాం పాలనను వ్యతిరేకించి పోరాడి ఒకేరోజు 4500 మంది బలైనా కూడా లెక్కచేయకుండా నిజాం నవాబును గద్దె దించి, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టిన ఘనత సిపిఐ ది అన్నారు. లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు పంచి పెట్టడమే గాక, దున్నే వానిదే భూమి నినాదంతో ప్రతి పేదవానికి భూమిని



మంజూరు చేయించిందన్నారు. 10 గంటల పని భారాన్ని 8 గంటలకు తగ్గించి కార్మికులను ఆదుకోవడం జరిగిందన్నారు. ఇంతటి ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకున్న బిజెపికి దేశ ప్రజలంతా త్వరలో బుద్ధి చెప్పనున్నారన్నారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన భారత కమ్యూనిస్టు పార్టీ సర్వోత్సవ వేడుకలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, నర్రా రంగస్వామి, పెనుగండ్ల చిన్న రామయోగి, మంజుల లక్ష్మయ్య, కోటేశ్వరరావు, సుధాకర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# తక్కెళ్ళపాడు కోస్టల్ బ్యాంకు ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం

**పెదకాకాని, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని తక్కెళ్ళపాడు పోస్టల్ బ్యాంకు 25 సంవత్సరాల చెరువుల జూబ్లీ సందర్భంగా కోస్టల్ బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత దంత వైద్య శివరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మందులు, బ్రషులు, పేస్టులు,ఉచితంగా అందజేశారు.కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కంభంపాటి ఆంజనేయులు, బ్రాంచ్ సిబ్బంది, దంత వైద్య కళాశాల డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

## కేంద్ర హెూం మంత్రిని బీజేపీ నుండి సస్పెండ్ చేయాలి



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

పిడుగురాళ్ల పట్టణ పోలీస్ స్టేషన్ సమీపాన ఉన్న మహాత్మా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ ఇంచార్జ్ తీయగూర ఎలమందారెడ్డి అనంతరం ఎలమందరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ప్రపంచ దేశాలన్నిటిలో మహాత్ముడిగా కొని ఆడపడుతున్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటు సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన భారత హెూం శాఖ మంత్రివర్యులు అమిత్ షా ను బీజేపీ నుండి భర్తల చేయాలని డిమాండ్ తో ఈనెల 29వ తేదీ ఆదివారం పిడుగురాళ్ల పట్టణంలో అఖిలభారత కాంగ్రెస్ అనుబంధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాలతో సంయుక్త నిరసన కార్యక్రమం జరుగును, కావున ఈ కార్యక్రమానికి భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ని గౌరవించే ప్రతి ఒక్కళ్ళు రాజకీయ, కుల, మత ,వర్గ, బేధాలు లేకుండా పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ ని అనుక్షణం కాపాడుతున్న బాబు, జగన్, పవన్ మీరు ముగ్గురు అంబేద్కర్ పక్షాన మాట్లాడుతారా లేదా అమిత్ షా మనువాద రాజకీయాన్ని కాపాడతారా అని రాష్ట్ర అంబేద్కర్ వాదులు అందరూ ఎదురుచూస్తూ ఉన్నారు. మీరు తీసుకునే నిర్ణయాన్ని బట్టి రానున్న ఎన్నికల్లో మీ రాజకీయ భవిష్యత్తు ఉంటుందన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్ధాల నిర్వహణపై దృష్టి సారించాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

రోజు రోజుకి పెరుగుతున్న ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణకు కెఓపి ఫౌండేషన్ కృషి అభినందనీయమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో కెఓపి ఫౌండేషన్ వారు ఈ-వ్యర్థాల నిర్వహణపై రూపొందించిన వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 28న రత్నటాటా జయంతి సందర్భంగా కెఓపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్ లోని క్రోమా షోరూమ్ లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు అందిస్తే వారి పేరుతో ఒక మొక్కను నాటి, ఈ-సర్టిఫికెట్ అందిస్తారన్నారు. ఈ-వ్యర్థాల నిర్వహణ ద్వారా పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, కనుక నగర ప్రజలు తమ ఇంటిలోని వినియోగంలో లేని మొబైల్స్, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అందించి పర్యావరణ పరిరక్షణలో భాగాస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కెఓపి ఫౌండేషన్ చైర్మన్ బి.నిశ్చల్, గుంటూరు రౌండ్ టేబుల్ 86 సభ్యులు జె.రాము, ఏ.రాకేష్, ఏ.వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి స్కూల్స్ నందు మోటివేషనల్ ప్రోగ్రాం



**వినుకొండ, మేజర్ న్యూస్**

స్థానిక గీతాంజలి స్కూల్స్ నందు ప్రముఖ సైకాలజిస్ట్, ఎడ్యుకేషనల్ మరియు కెరీర్ కౌన్సిలర్ శ్రీ సుధీర్ సంద్ర గారిచే 8,9,10 తరగతుల విద్యార్థులకు మోటివేషనల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర మాట్లాడుతూ చిన్నారులు జీవితంలో ఎదగడం కొరకు మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని సాగాలని, తల్లిదండ్రులను,, ఉపాధ్యాయులను గౌరవిస్తూ బావి భారత పౌరులుగా తమను తాము నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలని, చెడు స్నేహాలను ఎట్టి పరిస్థితుల్లో దరిచేరనీయకుండా మంచి విద్యార్థులుగా తల్లిదండ్రుల పేరును, పాఠశాల పేరును, జన్మస్థల పేరును నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అలాగుననే విద్యలో రాణించి తమని తాము నిరూపించుకోవాలని కోరారు. తమకన్నా ఎక్కువ ప్రావీణ్యం కలిగినటువంటి విద్యార్థులతో పోటీ పడాలని కోరారు. అనంతరం చిన్నారులకు మోటివేషనల్ క్లాసెస్ నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ వై శేషగిరిరావు, కరస్పాండెంట్ వై లక్ష్మణ కిషోర్, ప్రిన్సిపల్ టి కృష్ణవేణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కోస్టల్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంపు




**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ కొత్తపేట నందుగల కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం బ్యాంకు ఆవరణ నందు ఉచిత మెగా వైద్యం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ జే అరవింద్ బాబు మాట్లాడుతూ మా కోస్టల్ బ్యాంకు 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలలో సందర్భంగా పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ పివి చలపతిరావు మరియు దంత వైద్యులు ఘంటసాల నవీన్ కుమార్ మా బ్యాంకు ఖాతాదారులకు వైద్య సేవలు, మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్ర మంలో భాగంగా బ్యాంకు సిబ్బంది ఖాతాదారుల ఆధ్వర్యంలో పట్టణ పురవీరుదుల నందు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు పెనుగొండ. శివప్రసాద రావు, గజవల్లి .నాగ పవన్ కుమార్, చందోలు. చిన్న నరసయ్య, వెంకటేశ్వర శర్మ, రఫీ, బ్యాంకు సిబ్బంది జె .అరవింద్, డి సి హెచ్. వెంకటేశ్వర్లు, సయ్యద్ నాగూర్ బి, కొల్లి హరిబాబు షేక్. గౌసియా, షేక్. మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# 30 న కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు

- పోలీస్ పరేడ్ మైదానాన్ని వెంటనే సిద్ధం చేయండి
- అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :**

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలకు పోలీస్ పెరేడ్ మైదానాన్ని సిద్ధం చేయాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ పెరేడ్ మైదానం లో చేస్తున్న ఏర్పాట్లను గురువారం పరిశీంచారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుడ్య పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ మొదలగు పరీక్షలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ నిర్వహణకు అనువైన విధంగా పోలీస్ పెరేడ్ మైదానాన్ని తీర్చిదిద్దాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు మైదానంలోకి ప్రవేశించినది మొదలుకుని వారు దేహదారుఢ్య పరీక్షలు ముగించుకుని మైదానం నుండి తిరిగి వెళ్ళే వరకూ వారికి అర్ధమయ్యే రీతిలో ప్రతి పరీక్ష ఘట్టాన్ని సూచించే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మైదానంలోకి అడుగుపెట్టిన వెంటనే అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు, ఛాతీ, ఎత్తు కొలతలు చూసుకోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించుటకు విధులు కేటాయించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సక్రమంగా విధులు నిర్వహించాలని తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు జీవీ రమణమూర్తి, కే సుప్రజ, ఏ హనుమంతు, ఏఓ అద్దంకి. వేంకటేశ్వర రావు , ఎస్ బి డీఎస్పీ సీతారామయ్య,ఈస్ట్ డీఎస్పీ అజీజ్, పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్:**

ఎస్సీ సబ్ ప్లాన్, ఎస్సీ కార్పొరేషన్ నిధులను దారి మళ్లించి దళితుల అభివృద్ధికి నిరోధకంగా మారి, గత ఐదు సంవత్సరాలలో దళితుల యొక్క నిధులను దోచుకొని దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోయాడు జగన్ మోహన్ రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. మాచర్లలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన తర్వాత జగన్ మోహన్ రెడ్డి రద్దు చేసిన అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని తిరిగి ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుండి తెలుగుదేశం పార్టీ దళితులు అభివృద్ధి చెందటానికి ఒక అడుగు ముందే ఉంటుంది అని కొనియాడారు. ప్రతిసారి దళితులకు ఆసరాగా నిలిచి ఆదుకున్న నాయకులు, దళితుల ఆత్మబంధువు చంద్రబాబు అని దళిత జాతి గుర్తు పెట్టుకోవాలని సూచించారు.అంతేకాకుండా దళితులకు ఆర్థిక స్వావలంబన, జీవనోపాధిని, కల్పించేందుకు 4074 ఆటోలను 50 శాతం సబ్సిడీతో వారికి అందిస్తోంది చంద్రబాబు సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం.ముఖ్యంగా 2685 మంది ఎస్సీ రైతులకు వ్యవసాయ పరికరాలను 50% సబ్సిడీతో అందిస్తోంది. ఇది కదా దళితుల



పట్ల నిజమైన ప్రేమ, ఆప్యాయత చిత్తశుద్ధి అని చెప్పారు. దళిత అంతకుడు జగన్మోహన్ రెడ్డి అయితే,దళిత అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యావత్ దళిత జాతి మొత్తానికి తెలుసని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి ఎస్సి సెల్ అధికార ప్రతినిధి బొల్లెద్దుల ప్రకాష్ బాబు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, పసుపులేటి రోహిత్ నాయుడు, ఆంజనేయులు నాయుడు, పవన్, కలివెల రవిచంద్ర, నోముల నాగరాజు,పవన్, గుండాల సత్యం, లింగయ్య తదితర ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కొనసాగుతున్న ధనుర్మాస మహోత్సవాలు

## బాపూజీ విద్యాలయంలో ఆధ్యాత్మిక శోభ

**మంగళగిరి మేజర్ న్యూస్ :**

మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ పరిధి ఆత్మకూరు బాపూజీ విద్యాలయంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ధనుర్మాస మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా గురువారం 11వ రోజు 11వ పాశురాన్ని త్రిదండి చిన జీయర్ స్వామి వివరించారు. గోదాదేవి అమ్మవారికి అష్టోత్తరం, తీర్థప్రసాద గోష్టి మంగళ శాసనాలతో ఎంతో వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా విద్యార్థులు విద్యాభివృద్ధి కొరకు హయగ్రీవ పూజ ను చిన జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు. బాపూజీ విద్యాలయం, నలంద విద్యాలయం తో పాటు విజయవాడ, మంగళగిరి ప్రాంతాలకు చెందిన పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు హయగ్రీవ పూజలో పాల్గొన్నారు. జగ్గయ్యపేట , గుంటూరు, మంగళగిరి ప్రాంతాల నుంచి సుమారు 400 మంది భక్తులు విచ్చేసి గోదా అమ్మవారికి సారె ను సమర్పించగా చిన జీయర్ స్వామి వారికి మంగళశాసనం అందించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కూచిపూడి నృత్యాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. క అనంతరం త్రిదండి చిన జీయర్ స్వామి విజయకీలాద్రికి విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విజయకీలాద్రి ఆలయ నూతన వంటశాల ను చిన జీయర్ స్వామి ప్రారంభించారు.



## జగన్‌పై తిరగబడ్డ పులివెందుల ప్రజలు

**నమ్ముకున్న వారిని నట్టేట ముంచడం జగన్ నైజం**

**పులి అంటూ ఇచ్చే ఎలివేషన్లు మానుకోవాలన్న మన్నవ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఐదేళ్ల తన పాలనలో ప్రజలకు పెద్దఎత్తున సమస్యలు సృష్టించిన జగనే... ఇప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తానంటూ బయలుదేరడాన్ని చూస్తుంటే... పిర్రగిల్లి జోల పాడినట్టుగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం సృష్టించిన సమస్యలకు తన సొంత నిధులతో పరిష్కరించాలని, వైసీపీ పాలనలో సామాన్యులే కాకుండా సొంత పార్టీ కార్యకర్తలు, నేతలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. నాడు అధికార మదంతో కళ్ళు నెత్తినెకెక్కి ప్రవర్తించబట్టే నేడు సొంత ఇలాకాలో కూడా ప్రజలు తిరగబడే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాదర్బార్ పేరుతో గురువారం పులివెందులలో జగన్మోహన్‌రెడ్డి చేసిన డ్రామను సొంత ప్రాంత ప్రజలే ఛీ కొట్టారంటే ప్రజాసేవకు గానీ, రాజకీయాలకు గానీ జగన్ ఎందుకు పనికిరాడనే విషయం మరోసారి తేటతెల్లమైందన్నారు. పులివెందులలో జగన్ ఇంటి అద్దాలనే పగలగొట్టారంటే పరిస్థితులు ఏస్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునని, ఇకపై జగన్ గురించి పులివెందుల పులి అంటూ ఎలివేషన్లు ఇవ్వడం మానుకోవాలని సూచించారు. మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటర్లు కొట్టిన దెబ్బకు 11 సీట్లకే పరిమితమైనా జగన్ బుద్ధిలో ఏమాత్రం మార్పురాకపోవడం బాధాకరమని, కనీసం ఆత్మవిమర్శ లేకపోవడం దారుణమన్నారు. తప్పులు చేస్తూ తనను నమ్ముకొన్న కార్యకర్తలకు, నాయకులకు భవిష్యత్తు లేకుండా చేస్తున్న జగన్ ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజాదర్బార్ పేరుతో వైసీపీ నేతలు వేస్తున్న వేషాలను ఎక్కడికక్కడ తిప్పికొడుతున్నారని అన్నారు. ఆరు నెలల్లోనే నాలుగు వందలకు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల అభిమానం చూరగొన్నారని, డైవర్షన్ రాజకీయాలు చేయాల్సిన అవసరం జగన్‌దే గానీ చంద్రబాబుకు అవసరం లేదన్నారు. బెదిరింపులు, కుట్రలకు దిగితే ప్రజలు సహించే పరిస్థితి ఉండదని మోహనకృష్ణ హెచ్చరించారు.

## క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసిన కిమ్స్ శిఖర హాస్పిటల్

**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్**






స్థానిక గుంటూరు మంగళ దాస్ నగర్ లో గల కిమ్స్ శిఖర హాస్పిటల్ లో క్లిష్టమైన శస్త్ర చికిత్సను నిర్వహించినట్టు కిమ్స్ శిఖర హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రావెళ్ల విష్ణు ప్రసాద్ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వెంకటరమణ అనే 30 సంవత్సరాల యువకుడు ద్విచక్ర వాహనంపై గుంటూరు నుంచి మాచర్ల వెళుతుండగా ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి కాలువలో ఇనుప కడ్డీల పై పడిపోవటం జరిగింది. ఇనుప కడ్డీలు అతని పొత్తికడుపులో చొచ్చుకుపోవటంతో, కీలక అవయవాలకు పనితీరుదేబ్బ తినటంతో బాధితుడిని వెంటనే గుంటూరులోని కిమ్స్ శిఖర హాస్పిటల్ కు తీసుకురావడం జరిగింది. కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్య బృందం క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి యువకుడు ప్రాణాలను కాపాడినట్లు కిమ్స్ శిఖర వైద్య బృదం తెలిపింది. ఇప్పుడు మాచర్లకు చెందిన వెంకట్ పరిస్థితి మెరుగవడంతో డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ఇంతటి క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసినందుకు హాస్పిటల్ డాక్టర్స్ బృందాన్ని, రోగి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ మాలెంపాటి రాజశేఖర్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ భరత్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చెడు ప్రచారం వద్దు.. రాజధాని ప్రాంతంలో చర్చనీయాంశమైన ఫ్లెక్సీలు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత పోస్టులను కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించగా.. ప్రజల నుంచి కూడా స్పందన కనిపిస్తోంది. వ్యక్తిగత దూషణలకు, మహిళలను అవమానించడానికి సోషల్ మీడియాను ఉపయోగిస్తున్న వారిపై ఇటీవల పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. కేసులు పెట్టి కొందరిని జైలుకు పంపించారు. ఈ క్రమంలో రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చర్చకు దారి తీశాయి. సోషల్ మీడియాలో చెడు ప్రచారం వద్దంటూ... మూడు కోతుల బొమ్మలతో రాజధాని అమరావతితో పాటు గుంటూరు, విజయవాడ నగరాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అసత్య ప్రచారాలకు, దూషణలకు చెక్ పెడదామని నినాదాలను ప్రచారంలోకి తెస్తున్నారు. 'చెడు విషయాలు పోస్ట్ చేయొద్దు.. నైతికంగా పతనం కావొద్దు' అని ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిస్తున్నారు. అందరికీ అర్థమయ్యేలా ఆంగ్లం, తెలుగు భాషల్లో వీటిని ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాను మంచి కోసం వాడుదాం అంటూ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల ద్వారా చైతన్యం తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. అయితే వీటిని ఎవరు ఏర్పాటు చేశారనేదానిపై మాత్రం స్పష్టత రాలేదు. సోషల్ మీడియా పోస్టులపై ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురావడానికి ముందే ప్రజల్లో అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి ఉంటాయని భావిస్తున్నారు.

## ఆకురాజు పల్లిలో పొలం పిలుస్తుంది : ఏవో



**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని ఆకురాజు పల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారిని కే. రామమ్మ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పంట పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా వరి కోత కోసిన ప్రస్తుత వర్షాలకు తడిసిన పనులను త్రిప్పువేసి, ఆరబెట్టుకోవాలని ఒకవేళ మొలకలు వచ్చినట్లయితే, 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పనులపై చల్లుకోవాలని రైతులకు సూచించారు. పంట నమోదు చేసుకున్న రైతులు వరి ధాన్యాన్ని అమ్ముకోవాలంటే రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకుని, తేమశాతం 17 కంటే తక్కువ ఉండే విధంగా ఆరిన తర్వాత కొనుగోలు కేంద్రానికి తరలించి అమ్ముకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ అన్వర్ భాష పాల్గొనడం జరిగింది.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య పాత్రికేయ బృందం

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

అక్షరాలను ఆయుధాలుగా మలుస్తూ, నిర్భయంగా, నిర్భీతిగా సమాజంలో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ పాదర్శకంగా వార్తలు రాస్తున్న "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న మా ఆర్సీ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్ల వివరాలు ఈ క్రింద ఇస్తున్నాము.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరణ్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| వి.వెంకట్‌రెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 8019199991 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | పి.అమర్<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9985646999 |

| | | | | |
|---|---|---|---|---|
| ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 | డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |